ఆకాశవాణి : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 29.07.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1) విద్యుత్ కొనుగోళ్ళలో అవకతవకలపై విచారణ చేపడుతున్న కమిషన్ కు కొత్త చైర్మన్ ను ఈరోజు నియమించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

2) రాష్ట్ర కొత్త గవర్నర్ గా నియమితులైన జిష్ణుదేవ్ వర్మ ఈ నెల 31న రాజ్ భవన్ లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

3) ప్రభుత్వ వెబ్‌సైట్లు, సామాజిక మాధ్యమాల్లో ఉంచిన గత ప్రభుత్వ వివరాలు తొలగించటం పై చర్యలు తీసుకోవాలని బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

4) ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో నిండిన శ్రీశైలం జలాశయం నుంచి ఈ సాయంత్రం నీటిని కిందకు విడుదల చేయనున్నారు.

**ASSEMBLY CM REVANTH REDDY**

విద్యుత్ కొనుగోళ్ళలో అవకతవకలపై విచారణ చేపట్టిన కమిషన్ కు కొత్త అధ్యక్షుడిని ఈ సాయంత్రానికి నియమించనున్నట్లు ముఖ్యమంత్రి A రేవంత్ రెడ్డి ప్రకటించారు. వార్షిక బడ్జెట్ లో విద్యుత్ రంగానికి నిధుల కేటాయింపు విషయమై శాసనసభ లో జరిగిన చర్చ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటు సమయంలో విద్యుత్ వినియోగం ప్రాతిపదికగా జరిగిన కేటాయింపుల్లో అదనంగా వచ్చిన వాటా వల్లనే రాష్ట్రంలో విద్యుత్ కొరత లేదనీ, అంతే కానీ గత BRS ప్రభుత్వ చర్యల వల్ల కాదనీ ముఖ్యమంత్రి అన్నారు. దామర చర్ల విద్యుత్ ప్లాంట్ విషయంలోనే విద్యుత్ సంస్థలకు 9 వేల కోట్ల రూపాయిల నష్టం వచ్చిందనీ, ఇందుకు బాధ్యత BRS ప్రభుత్వానిదే ననీ అన్నారు. విద్యుత్ రంగంలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలవల్ల విద్యుత్ రంగం పై వేలాది కోట్ల రూపాయిల భారాన్ని ప్రజలపై మోపినట్లు ఆరోపించారు. గతంలో YS రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోనే హైదరాబాద్ నగరానికి నిరంతర విద్యుత్ సరఫరా సాధ్యం అవుతోందని చెప్పారు. అంతకు ముందు విద్యుత్ రంగ గ్రాంట్ల విషయమై అధికార కాంగ్రెసు సభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ , రైతులకు ఉచిత విద్యుత్ పంపిణీ పధకాన్ని ప్రవేశపెట్టిందే పూర్వపు YS రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వమేనని అన్నారు. విద్యుత్ రంగంలో అత్యాధునిక పారిజానానామ్ అందుబాటులో ఉన్నప్పటికీ , గత ప్రభుత్వం పాత పరిజ్ఞ్నానాలను వినియోగించి వేలాది కోట్ల రూపాయిల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసినట్లు ఆరోపించారు. BRS సభ్యులు జగదీష్ రెడ్డి మాట్లాడుతూ ,

నిబంధనలకు లోబడే గత ప్రభుత్వంలో నిర్ణ్యాలను తీసుకున్నట్లు చెప్పారు. ఒక దశలో జగదీష్ రెడ్డి , మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తీవ్ర వాదోపవాదాలు , పర్స్పర ఆరోపణలకూ పాల్పడ్డారు. రికార్డిఉలను పరిశీలించి అభ్యంతర కర అంశాలను తొలగిస్తామని స్పీకరు గడ్డం ప్రసాద కుమార్ స్పష్టం చేశారు.

MSL

**ASSEBLY GRANTS**

ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరం లో 19 శాఖలకు చెందిన గ్రాంట్లపై శాసన సభ చర్చను చేపట్టింది. సాధారణ పరిపాలన్ , విద్యా, వాణిజ్య పన్నులు , హోమ్, పురపాలన, ఆర్థిక శాఖ , సమాచార సాంకేతిక పరిజ్ఞానం , అబ్కారీ, రవాణా వంటి పలు శాఖల గ్రాంట్ల పై చర్చను శాసనసభ చేపట్టింది.

MSL

**NEW GOVERNOR**

రాష్ట్ర కొత్త గవర్నర్ గా నియమితులైన జిష్ణుదేవ్ వర్మ ఈ నెల 31న రాజ్ భవన్ లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించనున్నారు. ప్రస్తుతం ఇన్ చార్జ్ గవర్నర్ గా ఉన్న సీపీ రాధాకృష్ణన్ మహారాష్ట్ర గవర్నర్ గా నియమితులయ్యారు. ఆయన ఈరోజు బదిలీ అవుతారు.

కాగా..... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఉదయం రాజ్ భవన్ కు వెళ్లి గవర్నర్ రాధాకృష్ణను మర్యాద పూర్వకంగా కలిశారు. ఝార్ఖండ్ గవర్నర్‌గా పని చేస్తున్న సీపీ రాధాకృష్ణన్ ఇప్పటివరకు తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

DESK

**CM VISIT SKILL DEV UNIVERSITY**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట్ లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే వృత్తి నైపుణ్యం యూనివర్సిటీ స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న పరిశీలించారు. రెవెన్యూ అధికారులు గుర్తించిన 57 ఎకరాల స్థలానికి సంబంధించిన మ్యాప్ ను పరిశీలించిన ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

NE SDP

**GST CASE SOMESH KUMAR**

పన్ను ఎగవేత దార్లకు సహకరించారనే ఆరోపణతో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ పై హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. వాణిజ్య పన్నుల శాఖకు చెందిన ఇద్దరు అధికారులు , హైదరాబాద్ ఐఐటీ కి చెందిన ప్రొఫెసర్, ప్లియాంటో టెక్నాలజీస్ సంస్థ నిందితులుగా ఉన్న ఈకేసులో అయిదో నిందితుడిగా సోమేశ్‌కుమార్‌ను చేర్చారు. పన్ను ఎగవేతదార్లకు వీరు సహకరించడం ద్వారా జీఎస్టీ లో వేల కోట్ల అక్రమాలు జరిగినట్లు ఆశాఖ జాయింట్ కమిషనర్ రవి కానూరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది.

DESK

**KTR ON SOCIAL MEDIA WEB SITES**

ప్రభుత్వ వెబ్‌సైట్లు , సామాజిక మాధ్యమాల్లో ఉంచిన గత ప్రభుత్వ హయాంలోని ముఖ్యమైన సమాచారం , వివరాలు తొలగించారని .... ఈ అంశంపై

తక్షణమే జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని కోరారు. గత ప్రభుత్వ సమాచారం , వివరాలు రాష్ట్ర ప్రజల ఆస్తి అని , తెలంగాణ చరిత్రలో భాగమని వాటిని కాపాడాలని ఈ రోజు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ లో పేర్కొన్నారు. ఈ డిజిటల్ ఆస్తులను రక్షించడానికి , భవిష్యత్ తరాలకు ఈ విషయాన్ని భద్రపరచడానికి తక్షణ చర్య అసవరం అని.... దీనిపై చర్య తీసుకోలేని నేపధ్యంలో తాము న్యాయపోరాటం చేస్తామని ఆయన శాంతికుమారికి ట్వీట్ చేశారు.

DESK

**NGR KRNL WORLD TIGERS DAY**

నాగర్‌కర్నూల్ జిల్లా లోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో ఈరోజు ప్రపంచ పులుల దినోత్సవాన్ని అటవీ శాఖ అధికారులు నిర్వహిస్తున్నారు. దేశంలోని 55 టైగర్ రిజర్వ్ ఫారెస్టుల్లో నల్లమల ఆరో స్థానంలో , కోర్ ఏరియా రెండో స్థానంలో ఉంది. 2వేల హెక్టార్లలో విస్తరించి ఉన్న ఈ అభయారణ్యంలో 40 వరకు పెద్ద పులులు, 250వరకు చిరుతలు ఆవాసం ఉంటున్నాయి. అడవిలోకి అనుమతి లేకుండా వెళ్లిన వారిపై కఠిన చర్యలు తీసు కుంటూ, ప్లాస్టిక్ వస్తువులపై నిషేధాన్ని కఠినంగా అమలు చేస్తోంది. జిల్లా అధికారి రోహిత్ తెలిపారు.

PTC NGKRNL

**ASFBD TIGERS DAY**

పులుల సంరక్షణ తోనే వాతావరణ సమతుల్యత సాధ్యమవుతుందని కాగజ్ నగర్ అటవీ శాఖ డివిజన్ అధికారి అప్పలకొండ అన్నారు. అసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు అంతర్జాతీయ పులుల దినోత్సవం జరుపుతున్నారు. ఈ సందర్భంగా కాగజ్ నగర్ లో నిర్వహించిన బైక్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. పోడు వ్యవసాయం వల్ల అటవీ విస్తీర్ణం తగ్గడంతో పులుల సంరక్షణ కష్టంగా మారిందని ఆయన అన్నారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ లో గతంతో పోలిస్తే పులుల సంచారం పెరిగిందని అప్పల కొండ తెలిపారు.

PTC ASFBD

**NLG NSP WATER**

ఎగువ నుంచి భారీగా వరదనీరు వస్తుడటంతో నాగార్జునసాగర్ లో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది.. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 512అడుగులకు చేరింది.. శ్రీశైలంలో జల విద్యుత్ ఉత్పత్తి ద్వారా విడుదలైన నీటిద్వారా సాగర్ కు 62 వేల 725 క్యూసెక్కు ల నీరు వస్తూ ఉండటంతో సాగర్ కుడికాలువ ద్వారా ఆంధ్రప్రదేశ్ కు 5వేల 944 క్యూసెక్కులు , హైదరాబాద్ తాగునీటి అవసరాల నిమిత్తం SLBC ద్వారా మరో 800 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.. ఎగువన ఉన్న శ్రీశైలంకు జూరాల, సుంకేసుల జలాశయాల ద్వారా 4 లక్షల 36 వేల 437 క్యూసెక్కుల వరదనీరు వస్తుండటంతో శ్రీశైలంలో నీటిమట్టం పెరుగుతోంది.

PTC NLG

**SSLM FLOOD WATER**

వరద నీటితో శ్రీశైలం రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకుంటోంది. రిజర్వాయరు గేట్లను ఈరోజు సాయంత్రం అధికారులు తెరువనున్నారు. జూరాల ప్రాజెక్టు నుంచి 3 లక్షల క్యూసెక్కులు , సుంకేశుల జలాశయం నుండి 1లక్ష 40వేల క్యూసెక్కుల నీళ్లు శ్రీశైలం జలాశయంలోకి వస్తున్నాయి. గడిచిన 12 రోజుల్లోనే నీరు గరిష్ఠ మట్టానికి చేరుకుంది. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రాల ద్వారా తెలంగాణ , ఏపీ రాష్ట్రాలు విద్యుత్ ఉత్పత్తి చేపడుతున్నాయి. ప్రస్తుతం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది . ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన ప్రజాప్రతినిధులు , అధికారులు గేట్లను ఎత్తి నాగార్జున సాగర్ కు నీటిని విడుదల చేస్తారు. ఈ క్రమంలో దిగువ ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

PTC NGRKNL

**BCM FLOOD**

ఎగువ నుంచి వచ్చే వరద తగ్గడంతో పాటు.. వర్షాలు కూడా తెరిపి ఇవ్వడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా తగ్గుతోంది. ఈ మధ్యాహ్నం 12 గంటల సమయానికి భద్రాచలం వద్ద గోదావరి నది ప్రవాహం 44.20 అడుగులకు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నారు.

PTC BKTDM

**RAINS RJ SRCL**

రాజన్న సిరిసిల్ల  జిల్లాలో ముసురు వర్షం తగ్గుముఖం పట్టింది. జిల్లా లోని బోయినపల్లి మండ లంలో అత్యధికంగా  24.2 మిల్లీమీటర్లు,  రుద్రంగిలో 14.6, చందుర్తిలో 24.1,  వేముల వాడ రూరల్లో  17.8,  వేములవాడలో 19.4, సిరిసిల్లలో 17.9,  కోనరావుపేటలో 17.1, తంగ ళ్లపల్లిలో 17.1, ఇల్లంతకుంటలో 13.1 మిల్లీ మీటర్ల వర్షం పడింది.

PTC RJ SRCL

**CM WISHES TO OLYMPIC ATHELETS**

పారిస్ ఒలింపిక్స్  లో  వివిధ  కేటగిరీల తొలి దశల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తోన్న తెలంగాణ అథ్లెట్స్ నిఖత్ జరీన్  శ్రీజ ఆకుల ....  పీవీ సింధు  లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. తన  ఈవెంట్ కోసం సిద్ధమవుతోన్న  ఇషా సింగ్  కు  కూడా ముఖ్యమంత్రి  బెస్ట్ విషెస్ చెప్పారు. వారంతా తర్వాతి దశల్లోనూ మంచి స్ఫూర్తిని కొనసాగించి విజయంతో దేశానికి మెడల్స్ సాధించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

NE DSP

**TS  RAINS**

ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా  రాగల వారం రోజుల్లో రాష్ట్రంలో  తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్  వాతావరణ కేంద్రం తెలిపింది.

PN